జ్వాల తెలుగు న్యూస్

RNI NO: TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

03 ఏప్రిల్ 2026 | మెదక్ | పేజీలు :4 వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 123

మూసీ పునరుజ్జీవానికి...

# ‘గ్రీన్’ సిగ్నల్

**గాంధీ సరోవర్‌పై దాఖలైన పిటిషన్ కొట్టివేత.**



**తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌జీటీలో భారీ ఊరట!**

**అనుమానాలతో ప్రాజెక్టును అడ్డుకోలేం..**

**బీఆర్ఎస్ నేత పిటిషన్ కొట్టివేత పిటిషనర్ వద్ద సరైన సాంకేతిక ఆధారాలు లేకపోవడం**

**డీపీఆర్ పూర్తయ్యాక పర్యావరణ అనుమతులతోనే పనులు**

**హైదరాబాద్ ఏప్రిల్ 02:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవం మరియు సుందరీకరణ ప్రాజెక్టుకు చట్టపరమైన చిక్కులు తొలిగాయి. పర్యావరణ అనుమతులు లేకుండా గాంధీ సరోవర్ నిర్మిస్తున్నారంటూ దాఖలైన పిటిషన్‌ను చెన్నైలోని నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ డిస్మిస్ చేసింది. శాస్త్రీయ ఆధారాలు లేకుండా కేవలం ఊహలతో ప్రాజెక్టులను నిలిపివేయలేమని ట్రైబ్యునల్ స్పష్టం చేసింది.

**సాంకేతిక ఆధారాలు ఎక్కడ? – పిటిషనర్‌పై ట్రైబ్యునల్ ప్రశ్నలు**

బీఆర్ఎస్ నేత పటోళ్ల కార్తీక్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఎన్‌జీటీ బెంచ్, పిటిషనర్ వాదనల్లో పస లేదని అభిప్రాయపడింది. పర్యావరణ ఉల్లంఘనలు జరుగుతున్నాయని నిరూపించడంలో పిటిషనర్ విఫలమయ్యారని పేర్కొంది. ఎటువంటి సాంకేతిక లేదా శాస్త్రీయ డేటా లేకుండా ప్రాజెక్టుపై స్టే ఇవ్వడం సాధ్యం కాదని తేల్చి చెప్పింది.

**అనుమతుల తర్వాతే ముందడుగు: ప్రభుత్వ స్పష్టత**

ప్రభుత్వ పక్షాన వాదనలు వినిపించిన న్యాయవాది, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు ఇంకా ప్రాథమిక దశలోనే

మిగతా 2లో

# జడ్జీల అక్రమ నిర్బంధం

**బెంగాల్ ప్రభుత్వానిది ‘పక్కా ప్లాన్’**

**అర్ధరాత్రి హైడ్రామా.. విడుదలయ్యాక కూడా వాహనాలపై రాళ్ల వర్షం**

**సీబిఐ, ఎన్ఐఏ విచారణకు ఆదేశం**

**సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు**

**కేంద్ర బలగాల రక్షణలో జుడిషియల్ అధికారులు ఈసీకి ఆదేశాలు**



2

పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా జిల్లాలో న్యాయవ్యవస్థను నివ్వెరపరిచే ఘటన చోటుచేసుకుంది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పర్యవేక్షిస్తున్న ఏడుగురు జుడిషియల్ అధికారులను (వీరిలో ముగ్గురు మహిళా న్యాయమూర్తులు ఉన్నారు) నిరసనకారులు సుమారు 9 గంటల పాటు నిర్బంధించారు. ఈ ఉదంతంపై సుప్రీంకోర్టు తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ఇది యాదృచ్ఛికంగా జరిగిన ఘటన కాదని, పక్కా ప్లాన్ ప్రకారం న్యాయవ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు చేసిన ప్రయత్నమని ధ్వజమెత్తింది.

ఎంజీఆర్ బాటలో

# విజయ్

**విగ్రహానికి నివాళు లర్పించి ప్రచారం షురూ**

**మానవత్వం చాటుకున్న నటుడు**

**గాయపడిన అభిమాని కోసం ఆగిన కాన్వాయ్**

**స్టాలిన్ ఢిల్లీ పర్యటనలపై ప్రశ్నలు**



2

# బాధ్యత మాది కాదు

**పాలన నా చేతుల్లో లేదు**

**ఎన్నికల కోడ్ అమలులో ఉంది.. బాధ్యత ఈసీదే**

**అర్ధరాత్రి వరకు సమాచారమే లేదు**

**జర్నలిస్టు చెబితేనే విషయం తెలిసింది: దీదీ సంచలన వ్యాఖ్యలు**

పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో ఏడుగురు న్యాయాధికారుల నిర్బంధంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తొలిసారిగా స్పందించారు. సాగర్‌దిఘిలో జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ, ఈ ఘటన గురించి తనకు ముందే తెలియదని, అసలు ప్రస్తుతం రాష్ట్ర పరిపాలన తన చేతుల్లో లేదని స్పష్టం చేశారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక బీజేపీ కుట్ర దాగి ఉందని ఆమె సంచలన ఆరోపణలు చేశారు.

2



# ముగిసిన ఉత్కంఠ

**గ్రూప్–1 నియామకాలకు సుప్రీం గ్రీన్ సిగ్నల్**

**అభ్యర్థుల పిటిషన్లు కొట్టివేత**

**హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోలేం..**

**నియామక ప్రక్రియకు అడ్డంకులు తొలగింపు**



2

# ఎందుకు విస్మరిస్తున్నారు?

**‘తెలంగాణకు ప్రాధాన్యత ఏదీ?’**

**విభజన హామీలపై రాజ్యసభలో సెగ**

**కేంద్రంపై ఎంపీలు రేణుకా చౌదరి, సురేశ్ రెడ్డి ధ్వజం..**

**సభలో కిషన్ రెడ్డి వర్సెస్ సురేశ్ రెడ్డి**



2

*రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సందర్భంగా తెలంగాణ ఎంపీలు గళమెత్తారు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు గడుస్తున్నా, చట్టంలోని హామీలను అమలు చేయడంలో కేంద్రం చూపుతున్న వివక్షపై నిప్పులు చెరిగారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇస్తున్న ప్రాధాన్యత తెలంగాణకు ఎందుకు దక్కడం లేదని ప్రశ్నించారు.*



**ఫ్యూచర్ సిటీ పనుల్లో**

# వేగం పెంచండి

**అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం**

**స్కిల్స్ యూనివర్సిటీ, ఫ్యూచర్ సిటీ అథారిటీ భవనాల నిర్మాణ పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష**

**హైదరాబాద్ ఏప్రిల్ 02:** తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ తలరాతను మార్చేలా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న ‘భారత్ ఫ్యూచర్ సిటీ’ పనులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం మరియు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవన సముదాయాల పురోగతిని ఆయన క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు.

**ఫ్యూచర్ సిటీ అథారిటీ: అత్యాధునిక రూపకల్పనపై సూచనలు**

ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని పర్యవేక్షించే అథారిటీ కార్యాలయ నిర్మాణ పనులను సీఎం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత భవిష్యత్ రూపకల్పన (డిజైన్స్) గురించి అధికారులతో చర్చించారు. నగరాభివృద్ధిలో అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాలని, కార్యాలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలని సూచించారు.: ఫ్యూచర్ సిటీకి సంబంధించిన మ్యాపులు, మౌలిక సదుపాయాల ప్రణాళికలను నిశితంగా పరిశీలించి అధికారులకు పలు దిశానిర్దేశాలు చేశారు.

స్కిల్స్ యూనివర్సిటీ: యువతకు ఉపాధి లక్ష్యంగా వేగవంతం

యువతకు నైపుణ్య శిక్షణ అందించి ప్రపంచస్థాయి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవనాలను సీఎం సందర్శించారు. యూనివర్సిటీ భవన సముదాయాల పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయకూడదని, గడువులోగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. తరగతి

మిగతా 2లో

# కాళేశ్వరంపై కిషన్‌రెడ్డివి పచ్చి అబద్ధాలు...

**కాంగ్రెస్, బీజేపీల మధ్య ‘చీకటి పొత్తు’కు పార్లమెంటు సాక్ష్యం..**

**సాగు విస్తీర్ణం పెరగడం అబద్ధమా?**

**మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు**

**హైదరాబాద్ ఏప్రిల్ 2 :** రాజ్యసభలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్, బీజేపీల మధ్య ఉన్న చీకటి పొత్తును బట్టబయలు చేశాయని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే కిషన్ రెడ్డి పార్లమెంటు వేదికగా కొనసాగించడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు.

**క్షేత్రస్థాయికి వస్తే కాళేశ్వరం జలాలను చూపిస్తా – హరీశ్‌రావు సవాల్**

కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ప్రయోజనం లేదన్న కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. 148 మీటర్ల దిగువ నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోసి, ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టుగా నిలవడం అబద్ధమా? అని ప్రశ్నించారు. మండుటెండల్లో సైతం కాళేశ్వరం కాలువల ద్వారా రైతుల పొలాలకు నీరు అందుతోందని, ఆ జలాలను చూపేందుకు తాను సిద్ధమని, కిషన్ రెడ్డికి దమ్ముంటే రావాలని సవాల్ విసిరారు.

**ప్రభుత్వ నివేదికలే అబద్ధమా? – ఎకనామిక్ సర్వే ప్రస్తావన**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా (చాప్టర్ 8)’ నివేదికను హరీశ్‌రావు ఈ సందర్భంగా

మిగతా 2లో



## మూసీ పునరుజ్జీవానికి 'గ్రీన్' సిగ్నల్

ఉందని, సమగ్ర నివేదిక సిద్ధమవుతోందని వివరించారు. పర్యావరణ అనుమతులు పొందిన తర్వాతే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. గాంధీ సరోవర్ నిర్మాణం వల్ల పర్యావరణానికి కలిగే ప్రభావాన్ని శాస్త్రీయంగా విశ్లేషిస్తామని ఎన్‌జీటీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సంతృప్తి వ్యక్తం చేసిన ట్రైబ్యునల్, ఈ దశలో విచారణ అవసరం లేదని భావించి పిటిషన్‌ను కొట్టివేసింది.

**ముందడుగు వేయనున్న సుందరీకరణ పనులు**

ఎన్‌జీటీ తీర్పుతో ప్రభుత్వం తన ప్రణాళికలను వేగవంతం చేయనుంది. ఇప్పటికే మంచిరేవుల వద్ద ఓంకారేశ్వరాలయానికి భూమి పూజ చేసిన ప్రభుత్వం, తదుపరి చర్యలపై దృష్టి పెట్టింది నదిలోకి మురుగు చేరకుండా భారీ ఎత్తున ఎస్టీపీల నిర్మాణం.వరద ముప్పు తప్పించేలా రిటైనింగ్ వాల్స్, చెక్ డ్యామ్‌ల ఏర్పాటు.

**ప్రజలందరికీ న్యాయం చేస్తాం - సీఎం రేవంత్ రెడ్డి భరోసా**

ఈ ప్రాజెక్టు వల్ల ఎవరూ నిరాశ్రయులు కాబోరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. "మూసీ పరివాహక ప్రాంత బాధితులందరికీ మెరుగైన పునరావాసం కల్పిస్తాం. వారికి కేవలం ఇళ్లు మాత్రమే కాదు.. అత్యుత్తమ విద్య, వైద్య సదుపాయాలు అందిస్తాం. రాజకీయ లబ్ధి కోసం కొందరు చేసే రెచ్చగొట్టే ప్రసంగాలను ప్రజలు నమ్మవద్దు." ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## ముగిసిన ఉత్కంఠ..

న్యూఢిల్లీ/హైదరాబాద్ ఏప్రిల్ 02: తెలంగాణ గ్రూప్-1 నియామక ప్రక్రియపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. గ్రూప్-1 నియామకాల్లో జోక్యం చేసుకునేందుకు దేశ అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) నిరాకరించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం, దానిని డిస్మిస్ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.

**మూల్యాంకనంపై వివాదం: అభ్యర్థుల వాదనలు**

గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో తీవ్ర అవకతవకలు జరిగాయని పలువురు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నోటిఫికేషన్‌ను రద్దు చేసి, మళ్లీ కొత్తగా పరీక్షలు నిర్వహించాలని వారు కోరారు. హైకోర్టు సింగిల్ బెంచ్ తమ వాదనలను లోతుగా పరిశీలించకుండానే తీర్పు ఇచ్చిందని పిటిషనర్లు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

**మూడుసార్లు వడపోత - టీజీపీఎస్సీ స్పష్టత**

అభ్యర్థుల ఆరోపణలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బలంగా తోసిపుచ్చింది. నియామక ప్రక్రియలో ఎక్కడా అక్రమాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకున్నామని కోర్టుకు తెలిపింది. జవాబు పత్రాలను మూడుసార్లు నిశితంగా మూల్యాంకనం చేసిన తర్వాతే ఫలితాలు వెల్లడించామని వివరించింది.

**సుప్రీంకోర్టు తీర్పు - ముఖ్యాంశాలు**

ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం, హైకోర్టు తీర్పు సముచితంగానే ఉందని భావించింది.

జోక్యం అవసరం లేదు: హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవడానికి తగిన కారణాలు లేవని స్పష్టం చేసింది.

పిటిషన్ డిస్మిస్: అభ్యర్థులు చేసిన అభ్యర్థనలను తోసిపుచ్చుతూ పిటిషన్‌ను కొట్టివేసింది.

**వేగవంతం కానున్న నియామకాలు**

సుప్రీంకోర్టు తీర్పుతో గ్రూప్-1 నియామక ప్రక్రియకు ఉన్న చివరి చట్టపరమైన అడ్డంకి కూడా తొలగిపోయింది. దీంతో ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్ ఇచ్చే ప్రక్రియను ప్రభుత్వం మరియు టీజీపీఎస్సీ మరింత వేగవంతం చేసే అవకాశం ఉంది. సుదీర్ఘ కాలంగా కోర్టు కేసుల వల్ల నిలిచిపోయిన ఈ ప్రక్రియ కొలిక్కి రావడంతో అభ్యర్థుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

## ఫ్యూచర్ సిటీ పనుల్లో వేగం పెంచండి

గదులు, ప్రయోగశాలలు మరియు ఇతర వసతుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**ముఖ్యమంత్రి వెంట ఉన్నత స్థాయి బృందం**

సీఎం పర్యటనలో ప్రభుత్వ యంత్రాంగం మరియు యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి: రామకృష్ణారావు గారు ప్రాజెక్టు సమన్వయంపై వివరించారు. వైస్ ఛాన్సలర్: యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వి.సి సుబ్బారావు గారు విద్యా మరియు శిక్షణ ప్రణాళికలను సీఎంకు వివరించారు. ఈ పర్యటనలో ఇతర కీలక శాఖల అధికారులు కూడా పాల్గొని క్షేత్రస్థాయి ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## కాళేశ్వరంపై కిషన్ రెడ్డివి పచ్చి అబద్ధాలు

గుర్తు చేశారు. 2014లో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం, 2023 నాటికి 2.2 కోట్ల ఎకరాలకు పెరిగిందని కేంద్ర నివేదికే స్పష్టం చేసిందన్నారు.సాగు పెరగడానికి ప్రధాన కారణం కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం, మిషన్ కాకతీయ పథకాలేనని కేంద్రం కుండబద్దలు కొట్టిందని, ఇది కిషన్ రెడ్డికి కనిపించడం లేదా అని నిలదీశారు.

**నితిన్ గడ్కరీ ప్రశంసలు మరచిపోయారా?**

గతంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నుంచి సీడబ్ల్యూసీ చైర్మన్ వరకు కాళేశ్వరాన్ని ప్రశంసించిన విషయాన్ని హరీశ్‌రావు గుర్తు చేశారు.ప్రజాధనంతో ప్రాజెక్టులు నిర్మిస్తున్నప్పుడు "కేసీఆర్ సొంత డబ్బులా?" అని అడగడం కిషన్ రెడ్డి అవివేకానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. 'బీజేపీ నిర్మిస్తున్న హైవేలకు మీ జేబుల్లోంచి డబ్బులు ఇస్తున్నారా? ఆ నోట్లను దుబాయ్‌లో ముద్రిస్తున్నారా?" అని ధ్వజమెత్తారు.

**తెలంగాణ గొంతు కోయడం సిగ్గుచేటు**

తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా మాట్లాడటం దురదృష్టకరమని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. "ఉద్యమ సమయంలో రాజీనామా చేయకుండా పారిపోయిన కిషన్ రెడ్డి, నేడు చరిత్రను వక్రీకరిస్తూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి చెప్పిన అబద్ధాలనే వల్లెవేస్తూ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు."

--- హరీశ్‌రావు, బీఆర్‌ఎస్‌ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్

# ఎందుకు విస్మరిస్తున్నారు ?

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 02:** రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సందర్భంగా తెలంగాణ ఎంపీలు గళమెత్తారు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు గడుస్తున్నా, చట్టంలోని హామీలను అమలు చేయడంలో కేంద్రం చూపుతున్న వివక్షపై నిప్పులు చెరిగారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇస్తున్న ప్రాధాన్యత తెలంగాణకు ఎందుకు దక్కడం లేదని ప్రశ్నించారు.

**12 ఏళ్ల 'విధాన పక్షవాతం'.. ఆస్తుల పంపకం ఏది?: రేణుకా చౌదరి**

కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి కేంద్రంపై పదునైన విమర్శలు చేశారు. విభజన హామీల అమలులో కేంద్రం 'కపటత్వం' ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. రూ.1.42 లక్షల కోట్ల ఉమ్మడి ఆస్తుల పంపకాలు దశాబ్దం దాటినా పూర్తికాకపోవడం కేంద్ర వైఫల్యమేనని ధ్వజమెత్తారు. కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని, వివాదాల పరిష్కారానికి తటస్థ విభాగం లేదని వాపోయారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, రామగుండం ఎన్టీపీసీ సమస్యలపై కేంద్రం మౌనాన్ని ఆమె తప్పుబట్టారు.

పరిహారం డిమాండ్: 12 ఏళ్లుగా హామీలు నెరవేర్చనిందుకు తెలంగాణకు ప్రత్యేక పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**తల్లిని చంపి బిడ్డను బతికించారా? - కేఆర్ సురేశ్ రెడ్డి**

బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ గతంలో చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ విమర్శలు గుప్పించారు. తెలంగాణ అనుమతి లేకుండా, కనీస చర్చ లేకుండా ఏడు మండలాలను ఏపీలో విలీనం చేశారని ఆరోపించారు. కేంద్రం పైసా సాయం చేయకపోయినా, తెలంగాణ నేడు దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా ఎదిగిందని గర్వంగా ప్రకటించారు. సవరణ డిమాండ్: ఏపీ విభజన బిల్లును కేవలం 'ఏపీ పునర్నిర్మాణ బిల్లు'గా మార్చవద్దని, రెండు రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడాలని కోరారు.

**కాళేశ్వరంపై వాడీవేడీ చర్చ: కిషన్ రెడ్డి వర్సెస్ సురేశ్ రెడ్డి**

సభలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, సురేశ్ రెడ్డి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కుటుంబం 'ఏటీఎమ్' లా వాడుకుందని, లక్ష కోట్ల ప్రజాధనం వృథా అయిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయిందని నిపుణుల కమిటీ చెప్పిందని పేర్కొన్నారు. కేవలం రెండు పిల్లర్లు కుంగితే ప్రాజెక్టు మొత్తం వృథా అనడం సరికాదని సురేశ్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేంద్రమంత్రి ఏకపక్షంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మండలాల విలీనం: ఏడు మండలాల విలీనానికి ఆనాడు కేసీఆర్ అంగీకరించారని, సోనియా గాంధీ ఇంటికి దస్త్రాలు పట్టుకెళ్లారని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**ఎంపీల ప్రధాన డిమాండ్లు**

విభజన చట్టంలోని షెడ్యూల్ 8, 9, 10 అంశాలను తక్షణమే పరిష్కరించాలి.

తెలంగాణకు రావాల్సిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలి.

నిర్దిష్ట కాలపరిమితితో విభజన ఆస్తుల పంపకం పూర్తి చేయాలి.

రెండు రాష్ట్రాల పట్ల కేంద్రం సమానత్వంతో వ్యవహరించాలి.

## ఎంజీఆర్ బాటలో విజయ్?

**తిరుచ్చి ఏప్రిల్ 02:** తమిళనాడు రాజకీయాల్లో పెను మార్పు లక్ష్యంగా బరిలోకి దిగిన నటుడు విజయ్ తన ఎన్నికల ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. గురువారం తిరుచ్చి తూర్పు నియోజకవర్గ అభ్యర్థిగా ఆయన తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా విజయ్ తన మానవత్వాన్ని చాటుకోవడంతో పాటు అధికార పక్షంపై పదునైన విమర్శలు గుప్పించారు.

**కాన్వాయ్ ఆపి మహిళకు పరామర్శ**

నామినేషన్ వేయడానికి విజయ్ వెళ్తుండగా వందలాది మంది అభిమానులు ఆయన వాహనం వెంట పరుగులు తీశారు. ఈ క్రమంలో ఒక మహిళ అదుపుతప్పి కిందపడిపోవడాన్ని గమనించిన విజయ్, వెంటనే తన కాన్వాయ్‌ను ఆపి కిందకు దిగారు. గాయపడిన ఆ మహిళను స్వయంగా పరామర్శించి, ఆమె క్షేమంగా ఉందని నిర్ధారించుకున్నాకే పర్యటనను కొనసాగించారు. ఈ ఘటనతో అక్కడి వాతావరణం కాసేపు ఉద్విగ్నంగా మారింది.

**రెండు నియోజకవర్గాల బరిలో 'దళపతి'**

విజయ్ ఈ ఎన్నికల్లో వ్యూహాత్మకంగా రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్నారు. ఇప్పటికే పెరంబలూరులో నామినేషన్ దాఖలు చేసిన ఆయన, నేడు తిరుచ్చి తూర్పులో నామినేషన్ వేశారు. నామినేషన్ అనంతరం దివంగత నేత ఎంజీ రామచంద్రన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం ద్వారా తన రాజకీయ వారసత్వ సంకేతాలను పంపారు.

**డీఎంకే సర్కార్‌పై విమర్శల దాడి**

బహిరంగ సభలో విజయ్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు "రాష్ట్రంలో ఎల్పీజీ సిలిండర్ల కొరత వేధిస్తోంది. ఇతర పనుల కోసం ఢిల్లీ వెళ్లే ముఖ్యమంత్రి స్టాలిన్, ఈ సమస్య పరిష్కారం కోసం ఎందుకు వెళ్లడం లేదు?" అని ప్రశ్నించారు. విలాత్తికులంలో పాఠశాల బాలిక హత్య ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, ప్రజలు భయం గుప్పిట్లో బతుకుతున్నారని ఆరోపించారు. అధికారంలో ఉన్న 'దుష్ట శక్తులను' ఓడించాలని, తమిళనాడులో మార్పు అత్యవసరమని ప్రజలకు పిలుపునిచ్చారు. సినిమా గ్లామర్‌తో పాటు ప్రజా సమస్యలను ఎక్కుపెడుతూ విజయ్ చేస్తున్న విమర్శలు తమిళ రాజకీయాల్లో సెగలు పుట్టిస్తున్నాయి. రెండు చోట్ల పోటీ చేయడం ద్వారా ఆయన తన బలాన్ని నిరూపించుకోవాలని చూస్తున్నారు.

## జడ్జీల అక్రమ నిర్బంధం

న్యూఢిల్లీ/కోల్‌కతా ఏప్రిల్ 02: పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా జిల్లాలో న్యాయవ్యవస్థను నివ్వెరపరిచే ఘటన చోటుచేసుకుంది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పర్యవేక్షిస్తున్న ఏడుగురు జుడిషియల్ అధికారులను (వీరిలో ముగ్గురు మహిళా న్యాయమూర్తులు ఉన్నారు) నిరసనకారులు సుమారు 9 గంటల పాటు నిర్బంధించారు. ఈ ఉదంతంపై సుప్రీంకోర్టు తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ఇది యాదృచ్ఛికంగా జరిగిన ఘటన కాదని, పక్కా ప్లాన్ ప్రకారం న్యాయవ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు చేసిన ప్రయత్నమని ధ్వజమెత్తింది.

**అర్ధరాత్రి వరకు హైడ్రామా: రెస్క్యూ ఆపరేషన్**

బుధవారం మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో ఓటర్ల జాబితాలో పేర్లు లేవనే సాకుతో నిరసనకారులు అధికారులను 'ఘెరావ్' చేశారు.ఈ ఘటనపై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ.. "రాత్రి 2 గంటల వరకు పరిస్థితిని స్వయంగా మానిటర్ చేయాల్సి వచ్చింది. అధికారులు అర్ధరాత్రి విడుదలయ్యాక ఇంటికి వెళ్తున్న సమయంలోనూ వారి వాహనాలపై రాళ్లు రువ్వడం దారుణం" అని ఆవేదన వ్యక్తం చేశారు. కోల్‌కతా హైకోర్టు చీఫ్ జస్టిస్ స్వయంగా రాష్ట్ర డీజీపీకి, హోంశాఖ కార్యదర్శికి ఫోన్ చేస్తే తప్ప యంత్రాంగం కదలకపోవడంపై కోర్టు మండిపడింది.

కేంద్ర దర్యాప్తు సంస్థల రంగప్రవేశం

ఈ ఘటనపై లోతైన విచారణ జరిపించాలని సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది ఈ దౌర్జన్యం వెనుక ఉన్న కుట్రను తేల్చేందుకు సీబీఐ లేదా ఎన్ఐఏతో దర్యాప్తు జరిపించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. దర్యాప్తు సంస్థలు తమ నివేదికను నేరుగా సుప్రీంకోర్టుకే సమర్పించాలని స్పష్టం చేసింది. ఈ విచారణను తామే స్వయంగా పర్యవేక్షిస్తామని (వీశీఅఖ్శీతీ) కోర్టు తెలిపింది. జుడిషియల్ అధికారులకు తక్షణమే కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలని జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి ఎన్నికల సంఘాన్ని ఆదేశించారు.

బెంగాల్ ప్రభుత్వ తీరుపై సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో చట్టం కంటే రాజకీయాలకే ప్రాధాన్యత ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తోందని పేర్కొంది. "ముందుగా సమాచారం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు? న్యాయాధికారులను మానసిక క్షోభకు గురిచేయడం అంటే న్యాయవ్యవస్థను సవాల్ చేయడమే" అని సీజేఐ హెచ్చరించారు.

ఓటర్ల జాబితా నెపంతో న్యాయమూర్తులపైనే దౌర్జన్యానికి దిగడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సుప్రీంకోర్టు కఠిన వైఖరితో బెంగాల్ సర్కారు ఇప్పుడు వివరణ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన సంకేతాలిచ్చింది.

## బాధ్యత మాది కాదు...

**కోల్‌కతా/సాగర్‌దిఘి ఏప్రిల్ 02:** పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో ఏడుగురు న్యాయాధికారుల నిర్బంధంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తొలిసారిగా స్పందించారు. సాగర్‌దిఘిలో జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ, ఈ ఘటన గురించి తనకు ముందే తెలియదని, అసలు ప్రస్తుతం రాష్ట్ర పరిపాలన తన చేతుల్లో లేదని స్పష్టం చేశారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక బీజేపీ కుట్ర దాగి ఉందని ఆమె సంచలన ఆరోపణలు చేశారు.

**ఈసీ వైఫల్యమే.. నాకేం సంబంధం?**

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున శాంతిభద్రతల బాధ్యత అంతా ఎన్నికల సంఘం చేతుల్లోనే ఉందని మమత గుర్తు చేశారు.

**అమిత్ షా కనుసన్నల్లో పాలన:** "రాష్ట్రంలోని అధికారులందరినీ కేంద్రం మార్చేసింది. ఇప్పుడు వారంతా కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట వింటున్నారు. నా అధికారాలన్నీ ఈసీకి వెళ్లాయి. అధికారులకు రక్షణ కల్పించడంలో ఈసీ విఫలమైతే దానికి నన్ను బాధ్యురాలిని చేయడం సరికాదు" అని ఆమె మండిపడ్డారు. అధికారుల నిర్బంధం గురించి తనకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాచారం అందలేదని, అర్ధరాత్రి ఒక జర్నలిస్టు చెబితేనే విషయం తెలిసిందని ఆమె వెల్లడించారు.

**రాష్ట్రపతి పాలన కోసమే బీజేపీ కుతంత్రం!**

మాల్దా ఘటనను బీజేపీ కావాలనే సృష్టించిందని మమత ఆరోపించారు. "రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలను రద్దు చేయించి, ఎలాగైనా రాష్ట్రపతి పాలన విధించాలన్నదే బీజేపీ ప్లాన్. అందులో భాగంగానే ఇలాంటి ఉద్రిక్త పరిస్థితులను కల్పిస్తున్నారు. ఓటర్ల జాబితా సవరణపై ప్రజల్లో నెలకొన్న కోపాన్ని రాజకీయంగా వాడుకుంటున్నారు."

**ఓటర్ల జాబితాపై ప్రజాగ్రహం:** ఓటర్ల జాబితా సమగ్ర సవరణలో జరుగుతున్న పొరపాట్లపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అందుకే నిరసనలు వెల్లువెత్తుతున్నాయని ఆమె పేర్కొన్నారు. అయితే న్యాయాధికారులపై దౌర్జన్యం సరికాదని అంటూనే, బాధ్యతను మాత్రం తన ప్రభుత్వంపై నెట్టడాన్ని ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. ఒకవైపు సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తుంటే, మరోవైపు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ నెపాన్ని కేంద్రం మరియు ఎన్నికల సంఘంపైకి నెట్టారు. ఎన్నికల వేళ ఈ 'నిర్బంధ' రాజకీయం బెంగాల్‌లో మరిన్ని సెగలు పుట్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

# హనుమాన్ జయంతి సందర్భంగా భారీ అన్నప్రసాద వితరణ

## డాక్టర్ సుహాస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో సేవా కార్యక్రమం

**(స్పెషల్ కరస్పాండెంట్)హైదరాబాద్,ఏప్రిల్,2,మెదక్ టుడే న్యూస్:** హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని డాక్టర్ సుహాస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణంలో గురువారం భారీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 2000 మందికి పైగా భక్తులకు అన్నప్రసాదం అందించారు.నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామోదర్ గుప్తా సహోదరి తర్లపల్లి ధనలక్ష్మి,సునీల్ కుమార్, డాక్టర్ సుహాస్ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం జరిగింది. బ్రహ్మకుమారిస్, దామోదర్ గుప్తా పర్యవేక్షణలో శ్రీరామ చంద్రమూర్తి ఆశీస్సులతో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడు బి. సర్వేందర్ అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కాసాల నాగరాజు, అరవింద్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు.భక్తిశ్రద్ధలతో శ్రీ హనుమాన్ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వచ్చిన భక్తులకు మరియు పట్టణ ప్రజలకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులకు అతిథులు అభినందనలు తెలియజేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన తర్లపల్లి ధనలక్ష్మి, సునీల్ కుమార్, డాక్టర్ సుహాస్‌లను జాతీయ మానవ హక్కులు మరియు సామాజిక న్యాయ సంస్థ ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ తరహా సేవా కార్యక్రమాలు భక్తి పరవశంతో పాటు మానవీయ విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.





# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు యువతకు ఆదర్శం అదనపు కలెక్టర్ నగేష్

మెదక్,ఏప్రిల్,2,మెదక్ టుడే న్యూస్:ప్రతినిధి.కలం, సామాజిక సమానత్వం, న్యాయంకోసం పోరాడిన వీర యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతివేడుకల్లో అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అణచివేతకు వ్యతిరేకంగా పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు మంగా రమేష్ గౌడ్, రేణుక ఎల్లమ్మ ఆలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ విధ్యాధర్ గౌడ్, సంఘ నాయకులు నర్సింహులు గౌడ్, సురేందర్ గౌడ్, నాగరాజు గౌడ్, యాదగిరి గౌడ్, శంకర్ గౌడ్, కుమార్ గౌడ్ సహాయ వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి గంగా కిషన్, కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్,లవన్, భాను ప్రకాష్,ఆరీఫ్, నర్సింహులు,సిద్దరాములు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వ పథకాలు అదనపు కలెక్టర్.

మెదక్,ఏప్రిల్,2,మెదక్ టుడే న్యూస్:ప్రతినిధి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యచరణ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈరోజు గ్రామపంచాయతీ అల్లాదుర్గ్ మండలం.చిల్వర్ గ్రామపంచాయతీ నందు నిర్వహించిన గ్రామసభలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని ప్రభుత్వం పారదర్శకమైన విధానం అమలు చేయడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరి అర్హతలను బట్టి పథకాల లబ్ధిదారులను గ్రామ సభ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సభలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల యొక్క లబ్ధిదారుల వివరాలను మరియు పొందిన లబ్ధిని పంచాయితి కార్యదర్శి ఆర్ లింగప్ప చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ ముక్కెర శశిధర్ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అధికారుల సహాయంతో ప్రజలకు చేరే విధంగా ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చాకలి లక్ష్మి, వార్డు సభ్యులు, ప్రత్యేక అధికారి ఏ వైష్ణవి, మండల వైద్యాధికారి సారిక, పంచాయతీ కార్యదర్శులు లింగప్ప మరియు ఇతర అన్ని శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిదులు పాల్గొనడం జరిగినది.



# ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు వార్డు,గ్రామ సభలు

మెదక్,ఏప్రిల్,2,మెదక్ టుడే న్యూస్:ప్రతినిధి. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ప్రభుత్వ అభివృద్ధి పై అవగాహనతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారం. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు ప్రారంభమయ్యాయి.గురువారం మెదక్ పట్టణంలోని దయరా 16,17 వార్డుల్లో, వార్డు సభల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు అనంతరం మెదక్ మండలం ముత్తాయి కోట, హవేలీ ఘనపూర్ మండలం నిర్వహించిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు.మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ . ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామ, వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు. తెలిపారు.గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో 99 రోజుల ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక సందర్భంగా గత రెండు సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్దిని ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. మున్సిపాలిటీలతోపాటు గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మించామని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంస్థలను, సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సిలిండర్ ,సన్న బియ్యం, తదితర పథకాలను 6 గ్యారంటీలను అమలు చేస్తున్నదని తెలిపారు. ఇంకా చాలామంది అర్హులైన వారికి రేషన్ కార్డులు రావాల్సి ఉందని, వాటిని కూడా ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా మార్చి 6న ప్రారంభమైన కార్యక్రమం మార్చి 15 వరకు పరిశుభ్రత, ఫైళ్ల క్లియరెన్స్ జరిగిందని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో వివిధ పథకాల కింద లబ్దిదారుల వివరాలను సేకరించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకం ,మహిళకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ వంటివి ఇదివరకే ఇవ్వడం జరిగిందని తెలిపారు. నూతన పథకాల లో భాగంగా పాఠశాల, ఇంటర్ విద్యార్థులకు అల్పాహారం, అన్ని వర్గాల ప్రజలకు జీవిత బీమా పథకం, దివ్యాంగులకు మోటారు బ్యాటరీ సైకిళ్లు, రైతులకు మేలైన వంగడాలు ఇస్తున్నామని, ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక సందర్భంగా నిర్వహిస్తున్న గ్రామసభలలో ఆయా పథకాల కింద లబ్ది పొందిన లబ్దిదారుల వివరాలన్నిటిని చదివి వినిపించడమే గాక, గ్రామంలో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతున్నదని వెల్లడించారు.అంతకుముందు గ్రామలలో సర్పంచ్లు, మున్సిపాలి లలో మున్సిపల్ కమిషనర్లు అధ్యక్షతన గ్రామసభను,మున్సిపల్ వార్డు ప్రారంభించి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక, భూపతి రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్, వార్డు మెంబర్లు ,గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, తదితరులు హాజరయ్యారు.






# వీర హనుమాన్ విజయయాత్ర

చేగుంట ఏప్రిల్ 2 మెదక్ టుడే న్యూస్ చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ భువనగిరి నాగరాజు మరియు అనంతసాగర్ గ్రామ ప్రజలు ఒ గ్రామ యువత ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని రామ హనుమాన్ విగ్రహాలకు పూజ చేసి ఊరేగింపు కార్యక్రమాన్ని పురవీధుల గుండా హనుమాన్ మందిరం నుండి చత్రపతి శివాజీ విగ్రహం వరకు భక్తిశ్రద్ధలతో భజనలు చేసుకుంటూ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు హిందూ సంఘాల వారు బజరంగ్దళ్ వి హెచ్ పి కార్యకర్తలు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఈ ఊరేగింపును కొనసాగించారు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఊరు అభివృద్ధి కాకుండా ధర్మకార్యాలు కూడా ఎంతో భక్తి శ్రద్ధలతో చేస్తున్నారు అలనాడు శ్రీరాముడు లక్ష్మణుడు ఎలా అయితే రాజ్యాలను పాలించారో అలాంటి పాలనను అనంతసాగర్ గ్రామానికి అందిస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు



# పవనపుత్రుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలి ఎమ్మెల్యే

### మెదక్ జిల్లా కేంద్రంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు
### భక్తులకు అన్నదాన వితరణలో పాల్గొన్న ఎమ్మెల్యే



మెదక్,ఏప్రిల్,2,మెదక్ టుడే న్యూస్:ప్రతినిధి. మెదక్ పట్టణంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు. హనుమాన్ భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తి భావాన్ని చాటారు. రామభక్త హనుమా ,జై హనుమాన్ జై జై హనుమాన్ అనే నినాదాలతో మెదక్ పట్టణ పురవీధులు హనుమాన్ భక్తుల భక్తి పారవశ్యంతో మారుమోగాయి.ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ శ్రీ హనుమంతుడు భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీక. హనుమాన్ జయంతి అంటే మనసుకు, శరీరానికి శక్తి, ధైర్యం, నిబద్ధతను ఇచ్చే పర్వదినం అని అభివర్ణించారు.ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే గుణానికి ఆంజనేయుడే నిదర్శనం. అని అన్నారు. హనుమాన్ జయంతిని అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, పవనపుత్రుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు.ఈకార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు వైస్ చైర్మన్ నరేష్ ప్రజాప్రతినిధులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.



# హ్యూమన్ రైట్స్ కమిషన్‌లో భారీ చేరికలు

### రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామోదర్ గుప్తా ఆధ్వర్యంలో సభ్యుల నియామకం

(స్పెషల్ కరస్పాండెంట్)హైదరాబాద్,ఏప్రిల్,2 ,మెదక్ టుడే న్యూస్:నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామోదర్ గుప్తా ఆధ్వర్యంలో సంస్థలో భారీగా కొత్త సభ్యులు చేరారు. బేగంపేటలోని గుప్తా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు పది మంది నూతన సభ్యులను సంస్థలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు బి.సర్వేందర్ నూతన సభ్యులకు ఐడీ కార్డులు,నియామక పత్రాలు అందజేశారు.నియమితులైన వారిలో అందే రాధారాణి మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా, కూన సత్యనారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా,ఆంటోనీ ఫ్రాన్సిస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా,వి. శశిధర్ కుమార్ రాష్ట్ర సలహాదారుగా నియమితులయ్యారు.అలాగే కోట అనురాధ మహిళా విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా, నడిమి గణపతి కమ్మనే గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా,రాజేందర్ నల్లాని సికింద్రాబాద్ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు బి. సర్వేందర్ మాట్లాడుతూ,"సంస్థ చేస్తున్న సామాజిక సేవలు ప్రజలను ఆకర్షిస్తున్నాయి. దామోదర్ గుప్తా నాయకత్వంలో సంస్థ మరింత బలపడుతోంది. ఆయనను ఆదర్శంగా తీసుకుని మిగతా సభ్యులు కూడా కొత్తవారిని చేర్చుతూ సంస్థ విస్తరణకు కృషి చేయాలి," అని పిలుపునిచ్చారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామోదర్ గుప్తా మాట్లాడుతూ,"మానవ హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం అందించేందుకు మా సంస్థ కట్టుబడి ఉంది. కొత్తగా చేరిన సభ్యులు సేవా దృక్పథంతో పనిచేసి సంస్థ లక్ష్యాలను సాధించడంలో భాగస్వాములు కావాలి," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## వడియారం గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలి



**చేగుంట ఏప్రిల్ 2 మెదక్ టుడే న్యూస్**ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం చేగుంట మండలంలోని వడియారం గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్. హాజరయ్యారు.అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని, గ్రామ పంచాయతీ నివేదికను పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ గ్రామ సభలో చదివి వినిపించారు పలువురు సంక్షేమ పథకాలు పొందిన లబ్దిదారులు వారి అభిప్రాయాలను వెల్లడించారు.అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం – ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు.అలాగే వివిధ పథకాల లబ్ధిదారులు ఈ సందర్బంగా వారి అభిప్రాయాలను తెలియజేస్తూ.. ప్రజా ప్రభుత్వంలో నిరుపేద లైన తమకి వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని హర్షం వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ., చేగుంట మండలం “వడియారం గ్రామపంచాయతీ ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని” చెప్పారు. గ్రామస్తులకు ప్రభుత్వ ప్రయోజనాలను చేరువ చేస్తున్నామన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ గ్యారంటీ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. వడియారం గ్రామ పంచాయతీలో మొదటి విడతగా సుమారు 32 ఇండ్లు, నూతన రేషన్ కార్డులు 188, ఆరోగ్య శ్రీ లో 151 మందికి లబ్ధి, గృహ జ్యోతి 574 మంది లబ్ధి దారులు, రుణ మాఫీ 166 మంది రైతులకు, చేయూత పెన్షన్ ద్వారా 513 మంది, కళ్యాణ లక్ష్మి 25 మంది కి లబ్ధి చేకూరిందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందుతాయన్నారు.మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఉన్న తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ప్రజలకు ,గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ గ్రామ సభల ముఖ్య ఉద్దేశమని అన్నారు. ముఖ్యంగా ఇంద్రమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియను రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా గెజిటెడ్ అధికారుల సమక్షంలో నిర్వహిస్తున్నామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందేలా నాలుగు విడతల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి కోసం కొత్త బోరుబావుల మంజూరు వంటి అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే, వేసవి దృష్ట్యా విద్యుత్ వినియోగంపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అధికారులు ఫోన్లకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు, అధికారుల సమన్వయంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు.గ్రామ అభివృద్ధి లో ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పిల్లల విద్యపై దృష్టి పెట్టడం, ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.గ్రామ సభలో ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో , ప్రత్యేక అధికారిణి హేమ భార్గవి, సర్పంచ్ సాయికుమార్ గౌడ్ మెడికల్ ఆఫీసర్ అనిల్ కుమార్ రెడ్డి, ఉపసర్పంచ్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి, ఇన్చార్జి ఎం.పీ.ఓ విజయపాల్ రెడ్డి, గ్రామ పాలకవర్గం, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్ గ్రామంలో మిన్నంటిన హనుమాన్ జయంతి వేడుకలు

### భారీ బైక్ ర్యాలీని ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి

**అమీన్‌పూర్, ఏప్రిల్ 02(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ జిహెచ్‌ఎంసి పరిధిలో అమీన్పూర్ గ్రామంలోని హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. అమీన్‌పూర్ హిందూ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ పట్టణంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది. ఈ కార్యక్రమానికి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి, జెండా ఊపి ర్యాలీని ఘనంగా ప్రారంభించారు.

**కాషాయమయమైన అమీన్‌పూర్**

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని అమీన్‌పూర్ గ్రామంలో యువకులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. చేతిలో కాషాయ జెండాలు, ఆంజనేయ స్వామి చిత్రపటాలతో బైకులపై జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం మొత్తం ఆధ్యాత్మిక శోభతో కాషాయమయంగా మారింది.

**సనాతన ధర్మాన్ని ఆచరించాలి: పాండురంగా రెడ్డి**

అనంతరం వివిధ దేవాలయాల్లో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న తుమ్మల పాండురంగా రెడ్డి మాట్లాడుతూ..

ధర్మం – ఆచరణ: హిందువులందరూ మన సనాతన ధర్మాన్ని గౌరవిస్తూ, దానిని నిత్య జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు.

ఆదర్శప్రాయుడు హనుమంతుడు: భారతీయ పురాణాలలో అపారమైన భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీకగా నిలిచిన హనుమంతుని జీవితం నేటి యువతకు గొప్ప స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

ఈ వేడుకల్లో మాజీ కౌన్సిలర్ కృష్ణ, కొల్లూరు మల్లేష్,అమీన్పూర్ గ్రామ పెద్దలు ఉపేందర్ రెడ్డి, మాజీ కో–ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, సత్యనారాయణ రెడ్డి, కొల్లూరు యాదగిరి, దశరథ్, మన్నే రవీందర్, దాసు యాదవ్, తుమ్మల ప్రభాకర్ రెడ్డి,నల మధుసూదన్ రెడ్డి, ఎర్రోళ్ల పాండు,యాదగిరి, తుమ్మల దేవేందర్ రెడ్డి, హిందూ సమితి ప్రతినిధులు, సీనియర్ నాయకులు, గ్రామస్థులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులందరికీ ఎక్కడికక్కడ తీర్థప్రసాద వితరణ చేపట్టారు..





# పటాన్‌చెరులో హైటెన్షన్

### కాట శ్రీనివాస్ గౌడ్ గృహనిర్బంధం..

### పోలీసులతో కాంగ్రెస్ శ్రేణుల తోపులాట!

**పటాన్‌చెరు ఏప్రిల్ 02 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిది**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో రాజకీయ సెగలు ఒక్కసారిగా మిన్నంటాయి. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి కాట శ్రీనివాస్ గౌడ్ విసిరిన సవాల్ నేపథ్యంలో, బీరంగూడ శివాలయానికి వెళ్లకుండా పోలీసులు ఆయనను అడ్డుకోవడంతో నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తెల్లవారుజాము నుంచే కాట నివాసాన్ని పోలీసులు ముట్టడించి, ఆయనను గృహనిర్బంధం చేశారు.

**వార్తలోని ముఖ్యాంశాలు:**

**నివాసం వద్ద భారీ బందోబస్తు:**

నిన్నటి మీడియా సమావేశంలో ప్రకటించిన విధంగా.. ఈరోజు ఉదయం 11 గంటలకు బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రమాణం చేసేందుకు వెళ్లేందుకు సిద్ధమైన కాట శ్రీనివాస్ గౌడ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. ఆయన నివాసం వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించి ఎవరినీ లోపలికి, బయటకు రానీయకుండా దిగ్బంధించారు.

**రణరంగంగా మారిన పరిసరాలు:** పోలీసుల ఆంక్షలను ధిక్కరించి శివాలయం వైపు వెళ్లేందుకు కాట శ్రీనివాస్ గౌడ్ ప్రయత్నించగా, పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తీవ్ర స్థాయిలో తోపులాట జరిగింది. కార్యకర్తల నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది.

**ప్రజాస్వామ్య విరుద్ధం – కాట ఆగ్రహం:** “నిజాలను నిరూపించడానికి సిద్ధపడితే అక్రమంగా అడ్డుకోవడం ఏంటి?” అని కాట శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. చర్చకు వెళ్లకుండా గృహనిర్బంధం చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన మండిపడ్డారు. తన గళాన్ని నొక్కలేరని, అవినీతిపై పోరాటం ఆపనని స్పష్టం చేశారు.

నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు: పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు కాట శ్రీనివాస్ గౌడ్‌ను అదుపులోకి తీసుకుని నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాట అరెస్టుతో పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు నిరసనలకు దిగుతున్నాయి.ఎమ్మెల్యే, కాట శ్రీనివాస్ గౌడ్ మధ్య రేగిన ఈ సవాల్ రాజకీయం ప్రస్తుతం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.







## పొలంపల్లి లో ప్రజా పాలన, గ్రామసభ

### సర్పంచ్ ఆధ్వర్యంలో తెలంగాణ గీతం ఆలపించిన, ప్రజాప్రతినిధులు

**చేగుంటఎప్రిల్ 02 మెదక్ టుడే న్యూస్**చేగుంట మండలశీ పొలంపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99వ రోజుల ప్రణాళికలలో భాగంగా గ్రామ సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ నిర్వహించారు, వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాలు వివరించారు ప్రతి అర్హులైన పేదవారికి సంక్షేమ పథకాలు, అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు, పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడలని తెలుపుతూ, ప్రతి ఒక్కరు సహకరించాలని వారు పేర్కొన్నారు, కార్యక్రమంలో, స్పెషల్ ఆఫీసర్ శ్రీశైలం, కార్యదర్శి ప్రశాంత్, జిపిఓ నరేందర్ రెడ్డి, వారు కూడా ప్రభుత్వం చేపట్టిన పథకాలపై మరియు అందించిన పతాకాలపై వివిధ అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో పొలంపల్లి గ్రామ పాలకవర్గం సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మిస్వామి, ఉప సర్పంచ్ సత్య గౌడ్, వార్డు సభ్యులు చౌడం సప్న, యాట మౌనిక, చింతకాయల ప్రవీణ్, మైలారం రాజు, కొండి కలమ్మ, రాపాకుల శేఖర్ గౌడ్, గరిగే మంజుల, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్, అంగన్ వాడి టీచర్ మమత, ఆశ వర్కర్ లక్ష్మి, మహిళా సంఘాల సిఏ మేనక, హెల్త్ డిపార్ట్మెంట్, నవనీత, పోలీస్ సిబ్బంది సత్యనారాయణ, పొలంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎస్పి మండల అధ్యకుడు టప్ప బాను,గ్రామ పెద్దలు, వెన్నెలి సత్యం,పి రాజు,టీ భాస్కర్, నర్సింలు, బాలకృష్ణ, మల్లేశం, యాదగిరి, కే యాదగిరి, సురేష్, రవి, కిషన్, వెంకటేష్, నర్సింలు, రాములు, నాగయ్య, మాజీ సర్పంచ్ లు, యూత్ నాయకులు డ్వాక్రా, మహిళలు గ్రామ ప్రజలు, పాల్గొన్నారు



printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.
medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, 9948265095.9494117870..